# స్వయంవరం



సిహెచ్. సియస్. శర్మ

# స్వయంవరం (నాటకం)

| పాత్రలు | | వయస్సు | |
|---|---|---|---|
| 1. భుజంగరావు | .... | వయస్సు | 55 |
| 2. సంధ్య | .... | వయస్సు | 23 |
| 3. కృష్ణారావు | .... | వయస్సు | 55 |
| 4. నారాయణ | .... | వయస్సు | 28 |
| 5. ఆనందరావు | .... | వయస్సు | 28 |
| 6. చిదానందం | .... | వయస్సు | 27 |
| 7. కాంతారావు | .... | వయస్సు | 28 |
| 8. మధుబాబు | .... | వయస్సు | 27 |
| 9. సారంగ | .... | వయస్సు | 27 |
| 10. వీరభద్రుడు | .... | వయస్సు | 25 |

# ప్రథమాంకం

**రంగాలంకరణ:** ఎదుటి గోడకు శ్రీ వేంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా ఫోటోలు... వాటికి యిరువైపులా ఒక ప్రక్కన రజనీకాంత్, చిరంజీవి ఫోటోలు... వ్యతిరేక వైపున బాలసుబ్రహ్మణ్యం, ఏసుదాసు ఫోటోలు క్రమంగా అమర్చబడి వుంటాయి. గదిలో ఒక వైపున టేబుల్ కుర్చీ... టేబుల్ ముందు రౌండు కుర్చీలు, గది మధ్యన ఒక సోఫా, ముందు టీపాయ్, ఒక మూల కూజా పైన గ్లాస్ వుంటాయి.

**పాత్రలు:** ఆనందరావు, చిదానందం, కాంతారావు, మధుబాబు మరియు సారంగ.

ఆనం: (నీరసంగా ప్రవేశం. చేతిలో వున్న ఫైయిల్‌ను టీపాయ్‌పై వుంచి, దిగులుగా సోఫాలో కూర్చుంటాడు. వెంకన్న షిర్డీసాయి ఫోటోలను చూస్తాడు. లేచి వెళ్ళి ఒక గ్లాసు మంచి నీళ్ళు త్రాగి ఆ ఫోటోల వంక చూస్తూ...) అయ్యా!... తిరుమల వెంకన్నా!... షిర్డీ సాయినాధా!... యింకా ఎన్నాళ్ళయ్యా నాకు యీ పరీక్ష?... నాకు తెలియనందున అడుగుతున్నా!... మీరు పెట్టే యీ పరీక్ష... మీకు న్యాయంగా వుందా!.. యీ సముద్రం లాంటి హైదరాబాద్‌కు వచ్చి నెల రోజులయింది. ఎన్నో ఆఫీసుల మెట్లు ఎక్కాను. ఎందరో ఆఫీసర్లలను కలుసుకొన్నాను. కానీ... ఒక్కడు... ఒక్కడైనా నా మీదా జాలి... దయ చూపలేదే!... సర్టిఫికేట్లు చూచారు. నేను ర్యాంక్ స్టూడెంట్‌ను అయినందుకు సంతోషించారు. చివరికి... 'ప్రస్తుతం మార్కెట్ చాలా డల్‌గా వుంది. పైగా ఎలక్షన్స్ వస్తున్నాయి. కంపెనీ ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. నీ అప్లికేషన్... వెయిటింగ్ లిస్టు ఫైల్లో వుంచాను. అవసరం వచ్చినప్పుడు తప్పక పిలుస్తాము' చాలా మంది కూసిన కూత యిదే. యీ సమాధానాన్ని వారి నుండి వినేదానికి నేను నా పేరు పిలిచే వరకూ... ఆఫీసు ముందు గంటల తరబడి వెయిటింగు, నాన్న ప్రాణం తీసి వున్న పొలాన్ని అమ్మి యిందుకేనా నేను యింజనీరింగ్ చదివింది?... అమ్మ 'నాయనా!... చదువు సంస్కారాన్ని నేర్పుతుంది. దాన్ని నీవు బాగా నేర్చుకొన్నావు. దేవుడు మనకు యిచ్చిన దానిలో తృప్తిపడి...

# ద్వితీయాంకం

**రంగాలంకరణ:** రావు అండ్ రావు కంపెనీ సి.యం.డి... భుజంగరావుగారి ఆఫీస్ గది. ఎదుటి వైపున ఖరీదైన కుర్చీ పెద్ద టేబులు, టేబుల్ ముందు నాలుగు కుర్చీలు, వెనుక గోడకు మహాత్మాగాంధీగారి ఫోటో... టేబుల్ కుడి వైపున కొన్ని ఫయిల్సు... ఎడం వైపున ఫోన్, టేబుల్ మధ్యన ల్యాప్‌టాప్ క్రమంగా అమర్చబడి వుంటాయి.

**పాత్రలు:** భుజంగరావు, కృష్ణారావు, ఆనందరావు మరియు నారాయణ.

కృష్ణ: (ప్రవేం) కె.బి.ఆర్. గుడ్ మార్నింగ్.

భుజ: ఆఁ ఆ... రా, కూర్చో.

కృష్ణ: (కూర్చుంటాడు)

భుజ: ఆ యిద్దరు ఫైనల్ లిస్టు క్యాండిడేట్స్ వచ్చారా!...

కృష్ణ: వచ్చారు.

భుజ: వాళ్ళిద్దరిలో నీ దృష్టిలో హు యీజ్ బెస్టు?...

కృష్ణ: యన్. నారాయణ.

భుజ: రెండవ అతని పేరు?...

కృష్ణ: ఆర్. ఆనందరావు.

భుజ: ప్రస్తుతం మనకు కావలసింది ఎంతమంది?...

కృష్ణ: ఒక్కరు.

భుజ: వాళ్ళిద్దరినీ లోనికి పంపు.

కృష్ణ: అలాగే (వెళ్ళిపోతాడు)

భుజ: (ఫైల్ చేతికి తీసుకొని చూస్తూ వుంటాడు. సెల్ మ్రోగుతుంది. చేతికి తీసుకుంటాడు.) హలో!...

.... ..... ....

భుజ: అమ్మా! నీవా!...

.... .... ....

భుజ: ఫోటోను చూచావా!... అబ్బాయి నీకు నచ్చాడా!...

# తృతీయాంకం

**రంగాలంకరణ:** ప్రథమాంకం వలెనే.

**పాత్రలు:** మధుబాబు, ఆనందరావు, నారాయణ కృష్ణారావు, చిదానందం, కాంతారావు, సారంగ.

మధు: (టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చొని కథను వ్రాస్తూ వుంటాడు)
(ఆనందరావు... నారాయణ ప్రవేశం)

ఆనం: నారాయణగారూ!... యిదే మా నిలయం. నిర్భయంగా మీదిగా భావించండి. (మధుని చూచి) రేయ్! మధూ!... యిలారా.

మధు: (వారిరువురినీ సమీపిస్తాడు.)

ఆనం: నారాయణగారూ! వీడి పేరు మధుబాబు. ఒరేయ్ మధు వీరి పేరు నారాయణగారు. (చిటికెన వ్రేలు చూపి) అర్జంటురా!... (లోనికి వెళ్ళిపోతాడు.)

ఆనం: (చేతిని ముందుకు చాచుతాడు.)

నారా: (తన చేతిని అతని చేతిలో వుంచుతాడు.)

మధు: రండి. కూర్చోండి. (సోఫా చూపుతాడు.)

నారా: (సోఫాలో కూర్చుంటాడు.)

మధు: మంచినీళ్ళు త్రాగుతారా!...

నారా: యివ్వండి.

మధు: (కూజాను సమీపించి గ్లాసులో నీళ్ళు వంచుకొని నారాయణకు అందిస్తాడు)

నారా: (వేగంగా త్రాగి గ్లాసును టీపాయ్ పైపు వుంచుతాడు)

ఆనం: (ప్రవేశం) మధూ! నీకో శుభవార్త.

మధు: ఏమిట్రా అది?...

ఆనం: నాకు రావు అండ్ రావు కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వుద్యోగం దొరికింది.

మధు: (ఆనంద్‌ను సమీపించి వీపు తట్టి) నీ శ్రమ యీ నాటికి ఫలించినందుకు నాకు చాలా సంతోషంగా వుందిరా.

# చతుర్థాంకం

**రంగాలంకరణ:** భుజంగరావుగారి యింట్లో వారి ఆఫీస్ గది. గోడకు శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఫోటో, టేబుల్, కుర్చీ... టేబుల్‌కు ముందు నాలుగు కుర్చీలు. ఒక ప్రక్కన సోఫా క్రమంగా అమర్చబడి వుంటాయి.

**పాత్రలు:** వీరభద్రుడు, కృష్ణారావు, భుజంగరావు మరియు సంధ్య.

వీర: (టేబులు కుర్చీలు తుడుస్తూ) ఒరేయ్!... వీరభద్రా!... కాలం ఎంతగానో మారిపోయిందిరా... యిదేం విడ్డూరంరా!... స్వయంవరం అంట. స్వయంవరం!... అమ్మాయిగారు తను చేసికోబోయే పిల్లోణ్ణి... తనే ప్రశ్నలడిగి నచ్చితే చేసుకొంటుందట. ఎప్పుడైనా... ఎక్కడైనా పిల్ల, తల్లీ తండ్రీ అబ్బాయి గారింటికెళ్ళి... అబ్బాయిని చూచి నచ్చితే... యింటికి రమ్మని పిల్లని చూపించి... యిరుకుటుంబ పెద్దలకు సమ్మతం అయితే... నిశ్చితార్థం... పెండ్లి చేస్తరు. యీ రోజు యీ యింట్లో విచిత్రంగా జరగబోతా వుంది స్వయంవరం. (చేతి వాచీ కేసి చూచి) గంట పదిన్నర అయింది. యింత వరకూ ఒక్క నాయలు రాలేదు. తొమ్మిది గంటల నుంచీ వాకిట్లోకి యీ రూమ్‌లోకి.. నడిచి నడిచి కాళ్ళు పీకతుండాయ్. ఒరే, వీరభద్రా!... కాసేపు కూర్చోరా!... రెస్టు తీసుకో. (ఓ ప్రక్క కూర్చుంటాడు. కళ్ళు మూసుకొంటాడు. నిద్ర కుపక్రమిస్తాడు.)

కృష్ణ: (ప్రవేశం. వీరభద్రాన్ని పరీక్షగా చూస్తాడు. దగ్గరకు వెళ్ళి భుజం మీద తడతాడు.)

వీర: (వులిక్కిపడి లేచి నిలబడతాడు)

కృష్ణ: ఏం వీరా!... రాత్రి సరిగా నిద్ర లేదా!... (నవ్వుతాడు.)

వీర: అవునయ్యగోరు!

కృష్ణ: కారణం?...

వీర: పక్కలోకి ఓ తేలు జొరబడిందయ్యా!... దాన్ని ఎతికి చంపేసరికి తెల్లారిపోయింది.

# పంచమాంకం

**రంగాలంకరణ:** ప్రథమాంకం వలెనే.

**పాత్రలు:** ఆనందరావు, చిదానందం, కాంతారావు, మధుబాబు, సారంగ మరియు కృష్ణారావు.

మధు: (టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చొని కథను వ్రాస్తూ వుంటాడు)

ఆనం: ఏరా!... మధూ!... కథ వ్రాయడం ముగిసిందా!...

మధు: క్లైమాక్స్ ఎలా ముగించాలా అని ఆలోచిస్తున్నాను.

కాంత: (ప్రవేశం) ఒరే ఆనంద్ మనం ఆ స్వయంవరానికి వెళ్ళాలంటావా?...

ఆనం: నారాయణతో కృష్ణారావుగారు మనమంతా స్వయంవరానికి వచ్చి తీరాలని చెప్పారు కదరా!... రేయ్!... యిప్పుడు ఎందుకు వచ్చిందిరా నీకు యీ సందేహం?... మనం ఒకసారి నిర్ణయించుకున్నామంటే... ఆచరించి తీరాల్సిందే.

మధు: పాపం... నారాయణ మన వల్ల యిబ్బందిలో పడ్డాడు.

కాంత: ఏందిరా యిబ్బంది?... అతను స్వయంవరానికి వస్తున్నాడుగా!... యికపోతే... ఆడవేషం విషయం అంటావా అందరి పేర్లు వ్రాసి చీట్లు వేశాము. తీసిన చీటీలో అతని పేరు వుంది. సంధ్య వేషం వేసుకొని వస్తున్నాడు. మనమందరం ఆ ఇంటర్వ్యూ రిహార్సులు చేసేదానికి, నా పేరు వచ్చి వుంటే... నేనే సంధ్య వేషం వేసికొని మీ అందరికీ... చెమట పట్టించి వుండేవాణ్ణి... (నవ్వుతాడు)
(ముందు చిదానందం, వెనుక ఆడ వేషంలో నారాయణ అతని వెనుక సారంగా నవ్వుతూ ప్రవేశం)
(నారాయణను చూచి) ఆహా... నారాయణా!... యీ ఆడగెటప్‌లో నీవు ఎంతో అందంగా వున్నావ్. యిప్పుడు నీవు వీధిలోకి వెళితే... నిన్ను పదిమంది కుర్రనాయాళ్ళు ఫాలో అవుతారు. (నవ్వుతాడు)

నార: మిత్రులారా!... నాకు చాలా యిబ్బందిగా వుంది. చెప్పండి యిప్పుడు

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Swayamvaram

* * *